## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 08

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

21 ఫిబ్రవరి 2019, 15 జమాది ఉస్సాని 1440, హి.ఖ, 21 తబ్లీఘ్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ اِنْ تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ يَعْلَمْهُ اللّٰهُ ۗ وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ○

(వారితో) నీవు ఇట్లు చెప్పుము. " మీరు హృదయములలో దాచుకున్నను, బహిరంగము చేసినను అల్లాహ్ ఎరుగును. ఆకాశములందు ఏమున్నదో, భూమి యందు ఏమున్నదో అతడెరుగును. అల్లాహ్ అన్నియు చేయగల సమర్థుడు."
(ఆలే ఇమ్రాన్: 30)

**అల్లాహ్ తాలా స్వయముగా నిష్టాపరున్ని పోషించును, న్యాయానికి భిన్నముగా ప్రోత్సహించునట్టి చర్యల నుండి వారిని రక్షించును. ఎవరైన అల్లాహ్‌ను వీడినచో అల్లాహ్ కూడ వారిని వీడునని జ్ఞప్తియందుంచు కోగలరు. కరుణామయుడు వీడినచో దుష్టుడు తప్పకుండా తన బంధాన్ని జోడించును.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### మాటలు, చేతలు అనుకూలంగా ఉండవలెను:-

తన మాటలు చేతలు ఒకదానికొకటి ఎంతవరకు అనుకూలముగా ఉన్నాయో మానవుడు పరిశీలించుకోవడంలోనే దైవభీతి గలదు. ఒకవేళ అతని మాటలకు, చేతలకు అనుకూలమైన పోలికలు లేకున్నచో అతడు దేవుని ఆగ్రహానికి గురి అవుతాడని భావించాలి. ఒకరి హృదయము అత్యంత మలినముగా యుండి, వాక్కు అతి పావనముగా ఉన్నను అట్టి హృదయానికి దేవుని దృష్టిలో ఏమాత్రం విలువ ఉండదు. పైగా వారు దేవుని ఆగ్రహాన్నికి ఆజ్యం పోసినవారగుదురు. కావున నా జమాఅత్ సభ్యులు నా వద్దకు కేవలం విత్తింపబడుటకు వచ్చినారని, ఫలితముగా ఫలముగల వృక్షముగా మారుదురని భావించవలెను. కావున ప్రతి ఒక్కరు తన అంతరంగికము ఎలా ఉన్నదో ? బహిరంగము ఎలా ఉన్నదో? క్షుణ్ణముగా పరిశీలించుకోవలెను. ఒకవేళ మన జమాఅత్ సభ్యుల అంతరంగికము ఒక విధముగా, బహిరంగము మరో విధముగా ఉన్నచో వారి అంతిమం కూడ శ్రేయస్కరంగా ఉండదు. అల్లాహ్ ఇలా చేయకుండుగాకా! ఒక జమాఅత్ సభ్యుల హృదయాలు కూడ విశ్వాస రహితముగా యుండి కేవలం వాగ్దానాలకు మాత్రమే పరిమితమైనచో అట్టి వారిని అతడు పట్టించుకోడు, అతడు స్వయంభుడు. బదర్ యుద్ధంలో విజయం చేకూరునని భవిష్యవాణి చేయబడింది, నలువైపుల నుండి విజయ సంకేతముల దృశ్యం కనువిందు చేయుచుండెను. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కిఎక్కిపడుచూ రోదిస్తూ దుఆలు చేసిరి. విజయం చేకూరునని వాగ్ధానం చేయబడినప్పుడు మరల రోదిస్తూ దుఆ చేయవలసిన అవసరం ఎందుకు? అని హజ్రత్ అబూబకర్ సిద్ధిఖ్ (రజి) ప్రశ్నించగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడు స్వయంభుడు. బహుశా అతని వాగ్దానంలో ఏదేని అర్థం గాని నిబంధన కూడ ఉండవచ్చును కదా! అని సమాధానమిచ్చిరి.

### నిష్టాపరత శుభములు:-

మనము నిష్టాపరత, పవిత్రతలో ఏ స్థాయికి చేరుకున్నాము? అని ఎల్లప్పుడు గమనించుకుంటూనే ఉండాలి. పవిత్ర ఖుర్ఆన్‌యే ఇందుకు ప్రామాణికం. నిష్టాపరుల విశిష్టతలలో ఒక విశిష్టతను గూర్చి అల్లాహ్ తాలా తెల్పుచూ నిష్టాపరులను ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉంచుతూ వారి కార్యాకలాపాలను స్వయముగా తానే చూసుకుంటానని తెలుపెను. అతడు తెల్పినట్లుగా వ మయ్ యత్తఖిల్లాహ్ యజ్అల్లహు మఖ్రజన్ వ యర్జుక్‌హు మిన్ హౌస్ లా యఅతసిబు (అత్తలాక్:3,4) ఏ వ్యక్తి అల్లాహ్‌కు భయపడునో అతడికి కష్టాలలో ఉన్నప్పుడు అల్లాహ్ తాలా అతనికి కొరకు సన్మార్గాపు దారులను తెరుచును. వారి కొరకు వారి ఊహకందని పద్దతిలో సంపదను సమకూర్చును. అనగా అల్లాహ్ తాలా నిష్టాపరుని వేచి ఉంచుకుండా వారి నిత్యవసరాలను కూడ తీర్చునని ఒక సంజ్ఞ చేయడం జరిగింది. ఉదా॥ ఒక వ్యాపారస్తుడు కల్తిచేయనిచో తన వ్యాపారం నడవదని భావించి, కల్తి చేయడం మానకుండా అబద్ధమాడుటకు తప్పని పరిస్థితులను కారణాలుగా చూపును. కాని ఇది ఎంత వరకు సత్యం కాదు. అల్లాహ్ తాలా స్వయముగా నిష్టాపరున్ని పోషించును, న్యాయానికి భిన్నముగా ప్రోత్సహించునట్టి చర్యల నుండి వారిని రక్షించును. ఎవరైన అల్లాహ్‌ను వీడినచో అల్లాహ్ కూడ వారిని వీడునని జ్ఞప్తియందుంచు కోగలరు. కరుణామయుడు వీడినచో దుష్టుడు తప్పకుండా తన బంధాన్ని జోడించును.

అల్లాహ్ తాలా బలహీనుడని భావించకుము. అతడు సర్వాధికారము గలవాడు. ఏదేని విషయంలో మీరు అతనిపై పూర్తి నమ్మకంను కల్గి ఉన్నచో అతడే మీకు అన్ని విధాలుగా సహకరించును. వ మన్ యతవక్కల్ అలల్లాహి ఫహువ హస్‌బుహూ (అత్తలాక్:4) కాని ఎవరిని గూర్చి ఈ సూక్తులు ఉచ్చరించబడ్డాయో వారు ధార్మికులు. వారి ఆలోచనలన్నియు కేవలం ధార్మికాభివృద్ధి కొరకే పరిమితమయ్యేవి. వారి ప్రాపంచిక కార్యకలాపాలన్ని దేవునికి అప్పగించేవారు. అందుకే అల్లాహ్ తాలా వారితో నేను మీ వెంట ఉన్నానని తెల్పినాడు. మొత్తానికి నిష్టాపరుల ధార్మిక పరంపరలో ఎదురయ్యే సమస్యలన్నింటి నుండి అల్లాహ్ తాలా వారికి స్వేచ్ఛను కల్గించును.

### నిష్టాపరుని కొరకు ఆధ్యాత్మిక సంపద:-

నిష్టాపరులకు అల్లాహ్ తాలా ప్రత్యేకించి ఒక సంపదను అనుగ్రహించును. ఇక్కడ నేను ప్రముఖ సంపదను గూర్చి ప్రస్తావించెదను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరక్ష్యరాసులైనను ప్రపంచ మంతటిని ఎదుర్కొవలసి యుండెను. అందులో గ్రంథీకులు, తత్వవేత్తలు, ఉన్నత స్థాయి విజ్ఞానవంతులు, పండితులు, పామరులు కూడ గలరు. అయినను వారి(స)కి ఆధ్యాత్మిక విజ్ఞాన సంపద ఎంతగా లభించినదనగా వారు (స) అందరిపై ఆధిక్యతను సాధించిరి, అందరి తప్పిదాలను బహిర్గమోనర్చిరి.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 8-9)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

(124 వ జల్సా సాలానా ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక

## అహ్మదియ్య అంతర్జాతీయ కేంద్రం ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రధముగా 124వ వార్షిక జల్సా నిర్వాహణ.

**+ 48 దేశాల ప్రతినిధులు, 18,864 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**
**తహాజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**
**ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్య ద్వారా జల్సాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి జల్సా ముగింపు కార్యక్రమములో ప్రత్యక్ష ప్రసారంలో నయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

అల్ హంద్ లిల్లాహ్. జల్సా సాలానా ఖాదియాన్ విశాల మైదానమైన బుస్తానే అహ్మదియ్యలో దివి 28,29,30 డిసెంబర్ 2018, (శుక్రవారం, శనివారం, ఆదివారం) తేదిలలో విజయవంతముగా నిర్వహించచడం జరిగింది. ప్రపంచపు 48 దేశాల నుండి అహ్మదీయ ప్రతినిధులు ఈ జల్సాలో పాల్గొనగా, జల్సాలో పాల్గొన్న వారి సంఖ్య పూర్తిగా 18,864 మంది అని తెలియజేయడం జరుగుతుంది. నిర్ణయిత జల్సా తేదీలకు చాలా రోజులు ముందు నుండే జల్సా ఏర్పాట్లు ప్రారంభించడం జరుగుతుంది. దారులను, వాడలను, సందు గొందులను శుభ్రము చేయడం జరిగింది. విద్యుత్ నిర్వాహానాధికారుల సహకారంతో వాడ వాడలో వీది లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బెహిస్తి మఖ్బర, దారుల్ మసీహ్, మస్జిద్ అక్సా, మస్జిద్ ముబారక్, మినారతుల్ మసీహ్‌పై కూడ విద్యుత్ దీపాలంకరణ చేయడం జరిగింది. ఆ వెలుగులతో పట్టణమంతయు పెళ్లి కూతరు వలే గోచరించ సాగింది. వారం రోజులు ముందు నుండే అతిథులు ఖాదియాన్ చేరుకోవడం ప్రరంభించిరి. జల్సా తేదీలు సమీపించిన కొలది ఖాదియాన్ దారుల్ అమాన్ యొక్క సౌంధర్యము రెంటింపు అవుతుపోయినది. చివరికి జల్సా తేదిలలో సమూహాలకు సమూహాలతో నలువైపుల తిరుగుచున్న అతిథుల బృంధాలతో ఖాదియాన్ సౌందర్యము గతంలో కన్న నాలుగు రెట్లు అధికముగా గోచరించసాగింది.

**కార్యకర్తల సమావేశం, నిర్వాహాణ ఏర్పాట్ల పరిశీలన:**

తేది 24 డిసెంబర్ 2018 నుండి జల్సా సాలానా కార్యకలాపాలను అధికారికముగా ప్రారంభించుటకై ఒక సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశానికి గౌ॥ జలాలొద్దిన్ నయ్యర్ సదర్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో హుజూర్ అన్వర్ ప్రతినిధి స్థాయిలో జల్సా నిర్వాహణ ఏర్పాట్లను, కార్యకర్తల విధుల విభాగాలను పరిశీలించిరి.

ఉదయం గం॥ 10:30 ని॥ జల్సా ప్రాంగణం బుస్తానే అహ్మదియ్యలో ఈ సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశం పవిత్ర ఖుర్‌ఆన్ పఠనంతో ప్రారంభించగా, చి॥ గుల్తాస్ అహ్మద్ విద్యార్థి జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ బఖ్రాహ్ అధ్యాయపు చివరి మూడు సూక్తులను మధురమైన స్వరంతో చదివి, అనువాదమును కూడ వినిపించిరి. ఆ తరువాత ప్రతినిధి గారు కార్యకర్తలను, నిర్వాహణ అధికారులను ఉద్దేశిస్తూ ప్రసంగించిరి. వారు తమ ప్రసంగంలో కార్యకర్తలందరికి ముందుగా జల్సాసాలానా శుభాకాంక్షలు తెల్పుచూ కార్యకర్తలందరు యంత్రపు భాగాలని వర్ణించుతూ, భాగాలన్ని సరిగా పని చేసినప్పుడే యంత్రము సత్ఫలితాలు ఇచ్చునని తెల్పిరి.

అంతేగాకా మీరందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవా చేయాలనే ధృకృథంతో ఇక్కడ ఏకమైయ్యారని కొనియాడుతూ, కార్యకర్తలందరికి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆతిథ్య విధివిధాలను గూర్చి ఎంతో చక్కగా వివరించారు. ఆపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పదాలలో హితోపదేశం చేసిరి.

జల్సా సాలానా పనులన్ని చక్కబెట్టుటకు సుమారు రెండు డజన్లకుపై బడి శాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో అన్ని శాఖలకు చెందిన పదవి దారులు, వారి ఉప పదవి దారులు, సేవకులు అందరు పాల్గొన్నారు. గౌ॥ ప్రతినిధి గారు వారిని ఉద్దేశించి ఇలా మాట్లాడారు. కార్య కర్తల సమావేశం మరియు నిర్వాహణ ఏర్పాట్ల పరిశీలన జల్సా కార్యక్రమాలలో అన్నింటి కన్న ముఖ్యమైన కార్యక్రమముగా చెప్పుకోవచ్చు. హుజూర్ అన్వర్ ఇక్కడ ఉన్నచో వారు స్వయముగా పరిశీలన చేసేవారు. ఇతర పనులలో తమ ప్రతినిధులను నియమించేవారు.

మరల వారు సేవకులను ఉద్దేశించి ఇలా సంభాషించిరి: సేవకులందరు తమ తమ బాధ్యతలను ఎంతో పటిష్టముగా నిర్వహించవలెను. ఒకవేళ అర్ధ రాత్రి వరకు పనులు చేసినను ఉదయం వేళ నమాజ్‌కు తప్పకుండా రావలెను. ప్రత్యేకించి దుఆలు అధికముగా చేయగలరు. అల్లాహ్ తాలా సంతోషించినచో అతిథులు కూడ ఆనందించెదరు.

మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములను ఆధారము చేసుకొని, ఆతిథ్య ప్రాముఖ్యతను గూర్చి సేవకులకు సూచనలు ఇచ్చిరి. అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆతిథ్య ఆంశంపై సూచించిన సూచనలను చదివి వినిపించిరి.

ఈ కార్యక్రమములో గౌ॥ షోఅయిబ్ గారు, జల్సా సాలానా అధికారులు, గౌ॥ ముజప్ఫర్ అహ్మద్ నాసిర్ గారు, వేదిక అధ్యక్షుల వారు. గౌ॥ కే. తారిఖ్ అహ్మద్ గారు సేవ కార్యక్రమాల అధికారులు మరియు ఉప అధికారులు, కార్యకర్తలు, సేవకులు తమ శాఖల పరంగా వరస క్రమములో నిలబడి పాల్గొన్నారు.

సుమారు 20 నిమిషాల తరువాత గౌ॥ సదర్ సంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు దుఆ చేయించి కార్యక్రమాన్ని ముగించిరి. కార్యక్రమము ముగిసిన తరువాత ప్రతినిధి గారు ప్రతినిధుల వారు కార్యకర్తల, నిర్వాహణ అధికారులతో కరచాలం చేసిరి. ఆ తరువాత పూర్తి స్థాయిలో ఒక్కొక్క ప్రాంతాన్ని , ఏర్పాట్లను క్షుణ్ణంగముగా పరిశీలించిరి.

**( డిసెంబర్ 28, 2018 వ తేది, జుమ రోజు నాటి కార్యక్రమములు)**

హిందుస్తాన్, పాకిస్తాన్‌ల నుండే గాకా ఇతర దేశాల నుండి, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అహ్మదీయులు ఉదయం వేళ త్వర త్వరగా జల్సా ప్రాంగణంలోకి చేరి దుఆలు చేసుకుంటు ముందు వరసలో కూర్చోవడం ప్రారంభించారు. వారిలో గల విశ్వాస ఉత్సాహం తక్బీరులు మారుమ్రోగగా, అంతకు రెట్టింపు ఉత్సాహంతో అల్లాహ్ అక్బర్ అనే నినాదాలతో జల్సా ప్రాంగణం మొత్తం మారుమ్రోగించిరి.

జమాఅత్ సాంప్రదాయము ప్రకారం ఒక సురక్షితమైన పెట్టెలో ఖుద్దాముల్ అహ్మదియ్య సంరక్షణలో అహ్మదియ్య జెండాను జల్సా ప్రాంగణములోకి తీసుకరావడం జరిగింది. గౌ॥ హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ గారు, నాజిర్ నష్ర్ వ ఇషాఅత్ ఖాదియాన్, గౌ॥ వసీం అహ్మద్ సిద్దీఖ్‌గారు, నాజిర్ బైతుల్ మాల్ ఆమద్, గౌ॥ నసీం ఖాన్ గారు, వకీలుత్తబ్షీర్, గౌ॥ మౌలాన ఇనాయతుల్లాహ్ గారు, ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలీముల్ ఖుర్‌ఆన్ వఖ్ఫే ఆర్జి ఖాదియాన్, గౌ॥ జైనొద్దిన్ హామిద్ గారు, సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్, గౌ॥ కే తారిఖ్ అహ్మద్ గారు, సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ కూడ జెండాను తీసుకవచ్చు వారిలో పాల్గొనిరి.

# జుమా ప్రసంగము

నేడు నేను హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరా గురించి ప్రస్తావించెదను. వీరిని గూర్చి చరిత్రలో చాలా ప్రస్తావన గలదు. ఇస్లాం చరిత్రలో గల ఎన్నో మహా సంఘటనలలో కూడ వీరి ప్రస్తావన మనకు లభిస్తుంది. వాటిలో పాల్గొను భాగ్యం వీరికి లభించింది. ఆ ఘటనలను గూర్చి ప్రస్తావించడం కూడ చాలా ముఖ్యమే.

ప్రస్థానము తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర మరియు హజ్రత్ హారిస్ బిన్ ఔస్ బిన్ ముఅజ్ మధ్యలో సోదరభావంను నెలకొల్పిరి. హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. బిరె మవూన సందర్భమున 40 సం॥ల వయసులో వీరు అమరులైరి.

ఒక రోజు మేము అబూబకర్ గృహములో అనగా మా గృహములో కూర్చొనివుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల కప్పుకొని వచ్చుచున్నారని ఒక వ్యక్తి అబూబకర్‌కు తెలిపెను. సహజంగా వారు మా ఇంటికి రానివేళలో వస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లిదండ్రులు వారి కొరకు త్యాగమగును గాకా! వారు (స) ఈ వేళలో వస్తున్నారంటే ఏదో ఒక పెద్ద పనిపైనే వస్తున్నారని అర్థం చేసుకొనిరి. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునకు చేరుకొని లోనికి ప్రవేశించుటకు అనుమతి కోరిరి.

హజ్రత్ అబూబకర్ అనుమితి ఇవ్వగా వారు లోపలికి వచ్చిరి. లోనికి రాగానే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి)తో ఇంట్లో ఉన్నవారందరిని కొద్ది సేపు బయటకు పంపుమని కోరిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగము అగుదురు గాకా! ఈ గృహములో కేవలం మీ కుటుంబసభ్యులే ఉన్నారని సమాధానమిచ్చిరి. అనగా హజ్రత్ ఆయిషా (రజి) మరియు వారి తల్లి ఉమ్మే రూమాన్. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేయుటకు నాకు అనుమతి లభించినదని వివరించిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! ఓ దైవ ప్రవక్త! నన్ను కూడ మీతో తీసుకెళ్ళగలరని వేడుకొనిరి.

నిశ్చముగా నేను మరణంను ముందే రుచి చూశాను. నిజానికి పిరికి మరణం దొంగచాటుగా వస్తుంది. అనగా ధైర్యవంతుడు ఎల్లప్పుడు మరణానికి సిద్ధముగా ఉంటాడు. పిరికి వాడే మరణానికి భయపడుతుంటాడు. ఆ తరువాత హజ్రత్ ఆయిషా(రజి) హజ్రత్ బిలాల్ (రజి)ను పరామర్శించుటకు వెళ్ళగా వారి పధ్యమును వినిపించిరి.

యా లైత షిఇరి హల్ అబియితన్న లైలతన్ – బిఫజ్జిన్ వ హౌలి ఇజ్‌ఖిరున్ వ జలీలున్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 18 జనవరి 2019 ( 18 సులహ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు నేను హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరా గురించి ప్రస్తావించెదను. వీరిని గూర్చి చరిత్రలో చాలా ప్రస్తావన గలదు. ఇస్లాం చరిత్రలో గల ఎన్నో మహా సంఘటనలలో కూడ వీరి ప్రస్తావన మనకు లభిస్తుంది. వాటిలో పాల్గొను భాగ్యం వీరికి లభించింది. ఆ ఘటనలను గూర్చి ప్రస్తావించడం కూడ చాలా ముఖ్యమే.

అబూ అమ్రూ వీరి బిరుదు. వీరు అజ్ద్ తెగకు చెందినవారు. వీరు హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా అఖ్యాఫి సోదరుడైన తుఫైల్ బిన్ అబ్దుల్లాహ్ బానిస. (అఖ్యాఫి సోదరుడనగా, తల్లులు ఒకరే అయినా తండ్రులు వేరు వేరు). వీరు కూడ నల్ల జాతీయ బానిసలే. వీరు ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారకముందే వీరు ఇస్లాం స్వీకరించిరి. వీరు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు మేకలను మేపేవారు. ఇస్లాం స్వీకరించిన తర్వాత అవిశ్వాసులు వీరిని చాలా బాధలకు గురి చేసిరి. కావున హజ్రత్ అబూబకర్ వీరిని కొనుగోలు చేసి స్వతంత్రత ప్రసాదించిరి.

మదీనాకు ప్రస్థానము చేయు సమయమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ సౌర్ గుహలో తలదాచుకున్నప్పుడు వీరు హజ్రత్ అబూబకర్ మేకలను మేపేవారు. మేకలను మా వద్దకు తీసుకొని రావలెనని హజ్రత్ అబూబకర్ వారిని ఆదేశించినందున, పగలంతా వీరు మేకలను మేపి సాయంత్రము సౌర్ గుహ వద్దకు మేకలను తీసుకొని వచ్చేవారు. వారిద్దరు అనగా ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ స్వయముగా మేకల పాలు పిండుకునేవారు. అబ్దుల్లాహ్ బిన్ అబీబకర్ వారిద్దరి అనగా ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ వద్దకు వెళ్ళినప్పుడు వారి అడుగు జాడలను మరొకరు గుర్తించకూడదని హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ కూడ వారి పాదపు గుర్తులపై వారి వెనుక నడిచేవారు. ఫలితముగా వారి పాదముల గుర్తులు కనుమరుగై పోవాలని, హజ్రత్ అబూబకర్ కుమారుడు ఎక్కడికి వెళ్లుచున్నాడో ఎవరికి ప్రత్యేకించి అవిశ్వాస ఖురైషీలకు తెలియకూడదని అలా చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ సౌర్ గుహను వీడి మదీనాకు బయలు దేరినప్పుడు హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర కూడ వారితో పాటు ప్రస్థానము చేసిరి. హజ్రత్ అబూబకర్ వారిని తమ వెనుక కూర్చొనబెట్టుకొనిరి. అప్పుడు వారికి బనూ దీల్‌నకు చెందిన ఒక వ్యక్తి దారి చూపుచుండెను.

(ఉసదుల్ ఘాబ సంపుటి 3, పుట 134, ప్రచురణ దారుల్

కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

ప్రస్థానము తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర మరియు హజ్రత్ హారిస్ బిన్ ఔస్ బిన్ ముఅజ్ మధ్యలో సోదరభావంను నెలకొల్పిరి. హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. బిరె మవూన సందర్భమున 40 సం॥ల వయసులో వీరు అమరులైరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 174, ఆమిర్ బిన్ ఫుహైర(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ అబూబకర్ ప్రస్థానము కంటే ముందు అల్లాహ్ తఆలా మార్గములో హింసలకు గురగుచున్న ఏడుగురు బానిసలను విడిపించి స్వతంత్రతనిచ్చిరి. వీరిలో హజ్రత్ బిలాల్, హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైర కూడ యుండిరి. (ఉసదుల్ ఘబా సంపుటి 3, పుట 319, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

ప్రస్థానమును వివరించుచు హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇట్లు ఉల్లేఖించిరి.

ఒక రోజు మేము అబూబకర్ గృహములో అనగా మా గృహములో కూర్చొనివుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల కప్పుకొని వచ్చుచున్నారని ఒక వ్యక్తి అబూబకర్‌కు తెలిపెను. సహజంగా వారు మా ఇంటికి రానివేళలో వస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లిదండ్రులు వారి కొరకు త్యాగమగును గాకా! వారు (స) ఈ వేళలో వస్తున్నారంటే ఏదో ఒక పెద్ద పనిపైనే వస్తున్నారని అర్థం చేసుకొనిరి. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునకు చేరుకొని లోనికి ప్రవేశించుటకు అనుమతి కోరిరి. హజ్రత్ అబూబకర్ అనుమితి ఇవ్వగా వారు లోపలికి వచ్చిరి. లోనికి రాగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి)తో ఇంట్లో ఉన్నవారందరిని కొద్ది సేపు బయటకు పంపుమని కోరిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగము అగుదురు గాకా! ఈ గృహములో కేవలం మీ కుటుంబసభ్యులే ఉన్నారని సమాధానమిచ్చిరి. అనగా హజ్రత్ ఆయిషా (రజి) మరియు వారి తల్లి ఉమ్మే రూమాన్. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేయుటకు నాకు అనుమతి లభించినదని వివరించిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! ఓ దైవ ప్రవక్త! నన్ను కూడ మీతో తీసుకెళ్ళగలరని వేడుకొనిరి. అవును, నీవు కూడ నాతో వచ్చేదవని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. అనంతరం హజ్రత్ అబూబకర్ నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! కలిసి పోవుచున్నందున నా వద్ద నున్న ఈ రెండు ఒంటెలలో ఒక దానిని మీరు తీసుకోగలరని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర చెల్లించి తీసుకుంటానని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. కావున మేము త్వరత్వరగా ఇద్దరికి ప్రయాణ సామాగ్రి సిద్ధము చేసితిమి. వారి కొరకు మేము ప్రయాణ సామాగ్రి సిద్ధము చేసి తోలు సంచిలో పెట్టితిమి. హజ్రత్ అబూబకర్ కుమార్తె హజ్రత్ అస్మా తన నడుము కట్టుగుడ్డలోని కొంత భాగమును కత్తిరించి సంచి మూతిని కట్టిరి. కావున వారి పేరు జాతున్నితాఖ్ పడినది.

మరల ఇట్లనిరి. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ సౌర్ పర్వతములో గల గుహకు చేరుకొని అందులో మూడు రాత్రులుండిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీబకర్ వారిద్దరి వద్దకు రాత్రివేళ కావాలి కాయుటకు వెళ్ళేవారు. ఆ వయస్సులో వారు ఎంతో చురుకుగా తెలివిగా ఉండేవారు. మరల తెల్లవారక ముందే చికటిగా ఉన్న సమయంలోనే తిరిగి ఇంటికి వచ్చేవారు. మక్కాలో మాతో రాత్రి గడిపినట్లు ఖురైష్ భావించే విధముగా ఇంట్లో నుండి మేల్కోనేవారు. పగటి వేళలో ఖురైష్‌ల పన్నాగాలను గ్రహిస్తూ రాత్రివేళలో ఆ గుహకు చేరుకొని హుజూర్ (స) మరియు హజ్రత్ అబూబకర్ (రజి)లకు వారి పన్నాగాలను గూర్చి తెలుపేవారు. అనగా మక్కాలో పగలంతయు ఖురైష్‌లు ఏమి చేస్తున్నారు, ఏమి చేయాలనుకుంటున్నారో వారు వేసుకున్న తీసుకున్న నిర్ణయాలను వారి(స)కి తెలియజేసేవారు. హజ్రత్ అబూబకర్ సేవకుడు హజ్రత్ అమిర్ బిన్ ఫుహైర ప్రతి రోజు పాలిచ్చు మేకలను ఆ గుహా సమీపంలోనే మేపుచూ, రాత్రి చీకటి పడగానే ఆయా మేకలను ఆ గుహ వద్దకు తీసుకెళ్ళేవారు. హుజూర్ (స) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురు తాజా పాలను త్రాగి రాత్రివేళను గడిపేవారు. వారిరువురికి సరిపడునన్ని పాలు రెండు మేకల నుండి తీసేవారు. ఆమిర్ బిన్ ఫుహైర రాత్రివేళ మేకలలోకి వెళ్ళి మేకలను పట్టుకొచ్చేవారు. మూడు రాత్రుల వరకు ఇలానే చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ బనూ దీల్ తెగకు చెందిన ఒక వ్యక్తిని దారి చూపుటకు కూలీపై నియమించుకొనిరి. అతడు బనూ అబ్ద్ బిన్ అద్దీ వంశస్తుడు. మార్గము చూపుటలో అతడు దిట్ట. అతడు ఆస్ బిన్ వాహిల్ తెగతో ఒప్పందము కుదుర్చుకొను సమయంలో తన చేతిని ముంచేవాడు. అతడు ఖురైష్ అవిశ్వాసుల మతమునే ఆచరించేవాడు. అయినను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ ఇద్దరు అతణ్ణి నమ్మి, తమ ఒంటెలను అతనికి అప్పగించిరి. సౌర్ గుహ వద్దకు ఒంటెలను తీసుకొని మూడు రోజుల తర్వాత ఉదయం రావలెనని అతనితో వాగ్దానము తీసుకొంటిరి. ఆమిర్ బిన్ ఫుహైరహ్, మార్గదర్శకుడు వారిద్దరితో కలిసి వెళ్ళిరి. ఆ మార్గదర్శకుడు ఈ ముగ్గురిని సముద్ర తీరము గుండా తీసుకొని వెళ్ళెను. ఇది బుఖారికి చెందిన కథనము.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, అల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబి...3905).

సురాఖ బిన్ మాలిక్ బిన్ జౌష్ ఇట్లు ఉల్లేఖించిరి. మా వద్దకు ఖురైష్ అవిశ్వాసుల ప్రతినిధులు వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్ ఇద్దరిని హత్య చేసిన లేదా బంధించిన వ్యక్తికి బహుమతి ప్రకటించిరి. నేను నా జాతి బనూ మద్లజ్ సమావేశములో కూర్చొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏ విధముగా పట్టుకోవాలి, వారిపై ఏ విధముగా దాడి చేయాలని చర్చిస్తుండగా ఒక వ్యక్తి వచ్చెను. మేమందరం కూర్చొని ఉన్నాము, ఆలోచనలో ఉన్నము కాని వచ్చిన వ్యక్తి మాత్రము నిలబడి యుండెను. అతడు నాతో సురాఖ! నేనిప్పుడే సముద్రము తీరాన కొందరి ఛాయలను చూచినాను. వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి సహచరులే అని నేను భావించుచున్నాను అని తెలిపెను. సురాఖ ఇట్లనేను. వెళ్ళేవారు వారేనని నేను కూడ అర్థం చేసుకున్నాను, కాని అతనితో నీవు చెప్పునది సరికాదు, ఎందుకనగా కొంత సమయం క్రితమే మా ముందు నుండి ఫలాన ఫలాన వ్యక్తులు వెళ్ళారని అతని మాటను కొట్టిపడేసాను. కొంత సమయం వరకు నేను ఆ సమావేశంలోనే కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో సురాఖకు దురశా కల్గింది. ఒకవేళ వీరు ముందుగా వెళ్ళినచో ఆ బహుమానంను వీరే తీసుకొందురు, అలా జరుగకూడదని ఆలోచించెను. అందుకే కొంత సమయం వరకు అక్కడే కూర్చొని యుండెను. సురాఖ మరల ఇట్లనెను. తర్వాత నెమ్మదిగా లేచి ఇంటికి వెళ్ళి నా గుర్రమును సిద్ధము చేయమని నా బానిసరాలికి చెప్పితిని. గుర్రము మట్టిగడ్డల వెనుక కట్టివేసి ఉండెను. కావున మట్టిగడ్డల వెనుకనుండే వెళ్ళుటకు గుర్రమును సిద్ధము చేయుమని ఆదేశించెను. ఇంతలో నేను నా బర్ఫీని తీసుకొని దానిని నేలకు అంటినట్లుగా మరియు దాని మొనను క్రిందికి వచ్చి ఇంటి వెనుక నుండి గుర్రము వద్దకు చేరుకొని గుర్రముపై స్వారి అయ్యాను. ఇక్కడ సురాఖ తాను గుర్రముపై స్వారి చేయు విషయమును ప్రస్తావించెను. అనగా అతడు

బర్ఫీ సహాయముతో గుర్రముపైకి ఎక్కినాడు. సురాఖ మరల ఇట్లు తెలిపెను. నేను గుర్రాన్ని మెల్లగా కదిలించనగా అది వేగంగా పరుగెత్తుకుంటు వెళ్ళసాగెను. అలా తుదకు నేను వారిని అనగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సమీపించగా నా గుర్రము తట్టు తగిలి పడిపోయను ఫలితముగా నేను కూడ పడిపోతిని. నేను లేచి నిలబడి నా విల్లు నుండి బాణము తీసుకొని వారికి నష్టము కలిగించగలనా లేదా అని పరీక్షించుకుంటిని. ఫలితము నాకు వ్యతిరేకంగా వెలువడెను.

అయినా కూడ నేను వెలువడిన ఫలితమునకు విరుద్ధంగా నా గుర్రము మరల పరుగెత్తించితిని. గుర్రము అతి వేగంగా నన్ను తీసుకెళ్ళ చుండెను. చివరికి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పఠించు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను వినిపించునంత సమీపంనకు చేరుకొంటిని. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అటు ఇటు చూచేవారు కాదు. కాని హజ్రత్ అబూబకర్ తరచుగా తిరిగి తిరిగి చూచేవారు. ఇంతలోనే నా గుర్రపు ముందటి కాళ్ళు మోకాళ్ళ వరకు భూమిలో దిగిపోయినందున నేను మరల పడిపోతిని. నేను వెంటనే లేచి నా గుర్రమును దూషించితిని, దానిని పైకి లేపితిని. అది దాని కాళ్ళను నేలలో నుండి పైకి తీసుకోలేక పోవుచుండెను. బలవంతముగా దాని కాళ్ళను బయటికి లాగగా కాళ్ళతో వచ్చిన దుమ్ము పైకి లేచి చుట్టు ప్రక్కల పొగవలే కమ్ముకున్నది. అనగా ఆ గుర్రపు కాళ్ళు చాలా లోతుగా ఇసుకలో మునిగిపోయాయి. బలవంతముగా ఒక్కసారిగా వాటిని లాగడంతో కాళ్ళతో పాటు మట్టి, దుమ్ము పైకి లేచి పొగవలే చుట్టు కమ్ముకున్నాయి. నేను మరొక్కసారి బాణములతో పరీక్షించుకుంటిని. ఇప్పుడు కూడ ఫలితము నా ఇష్టమునకు వ్యతిరేకంగానే వెలువడెను. అనగా నేను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా పట్టుకోలేనని ఫలితము వచ్చుచుండెను. అప్పుడు నేను మీకెలాంటి నష్టము వాటిల్లదని వారిని పిలిచితిని. అనగా నేను నా ఆలోచనలను మార్చుకునన్నాను. నాలో ఎలాంటి దురుద్దేశం లేదని తెలిపాను. కావున వారు ఆగిపోయిరి. నేను వారి వద్దకు చేరుకొనుటకు మరల గుర్రముపైకి ఎక్కినాను, కాని ఈ సారి నా సంకల్పం మారినందున నా గుర్రము ఏ విధముగా కూడ తడబడకుండా వేగంగా నడవసాగింది. చివరికి నేను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొంటిని. సురాఖ మరల ఇట్లనెను. వారిని చేరుటకు కలుగుచున్న ఆటంకముల వలన తప్పక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయము సాధింతురని నాకు నమ్మకము కలిగెను. అవిశ్వాసుల దురుద్ధేశములన్నిటిని నేను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపితిని. అనగా వారిని పట్టించిన వారికి ఇచ్చే బహుమానంను గూర్చి, ఇతర పన్నాగాలను గూర్చి వివరించి, నా వద్ద ఉన్నటువంటి సామాగ్రిని వారికి స్వీకరించమని ఇవ్వగా వారు తీసుకొనుటకు నిరాకరించిరి. కేవలం వారు మా ప్రయాణము గురించి ఎవరికి చెప్పకూడదని మాత్రమే నాతో అనిరి. అనగా మేము ఏ మార్గం నుండి వెళ్లుచున్నాము అనే విషయాన్ని ఎవరికి తెలుపకూడదని సూచించిరి. అప్పుడు నేను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రయాణం చేస్తూ నాకు ఒక శాంతి పత్రము వ్రాసివ్వగలరని వేడుకొంటిని. పత్రము వ్రాయమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆమిర్ బిన్ ఫుహైరాను ఆదేశించిరి. వెంటనే వారు ఒక చర్మపు ముక్కపై శాంతి పత్రమును వ్రాసిచ్చిరి. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ప్రయాణం సాగించిరి.

ఇబ్నే షహాబ్ ఇట్లు ఉల్లేఖించిరి. ఉర్వా బిన్ జుబైర్ నాతో ఇట్లనిరి. ప్రస్థానం చేస్తున్న సమయంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జుబైర్(రజి)ను కలిసారు. ఆ సమయంలో జుబైర్ ముసల్మానులతో కలసి వ్యాపారం నిమిత్తం సిరియాకు వెళ్ళి వస్తుండిరి. హజ్రత్ జుబైర్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురికి తెల్లని వస్త్రములు బహుకరించిరి. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలు దేరినారని మదీనాలో ముస్లిములు వినివుండిరి. అందుకే వారు ప్రతి రోజు ఉదయం హర్రహ్ ప్రాంత మైదానమునకు వచ్చి నిరీక్షించేవారు. మధ్యాహ్నము ఎండ తీవ్రత వలన తిరిగి వెళ్ళిపోయేవారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడు మదీనా చేరుకుంటారా అని ప్రతి రోజు ఎదురు చూసేవారు. ఆ క్రమంలోనే ఒక రోజు చాలా సమయం వరకు వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వేచి యుండి, తిరిగి వారి వారి గృహాలకు వెళ్ళిపోయిరి. అంతలోనే ఒక యూదుడు ఏదో చూడడానికి తన భవనముపైకి ఎక్కగా అతనికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , వారి సహచరులు దూరం నుండి రావడం కనిపించినది. ఆ యూదుడు తన ఉత్సాహంను ఆపుకోలేక ఓ అరబ్ ప్రజలారా! అనగా మదీనా వాసులారా! మీరు నిరీక్షించుచున్న మీ నాయకుడు వస్తున్నారని గట్టిగా పిలుపునిచ్చెను. ఈ పిలుపు వినగానే ముస్లిములు తమ ఆయుధములను ధరించి హర్రహ్ మైదానమునకు చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వాగతించిరి. హుజూర్ (స) వారిని వెంట తీసుకొని తమ కుడి వైపు తిరిగి బనూ అమర్ బిన్ ఔఫ్ విధిలో వారి గృహాల వద్ద దిగిరి. ఆ రోజు సోమవారము, రబీవుల్ అవ్వల్ నెల. హజ్రత్ అబూబకర్ (రజి) ప్రజలతో కరచాలం చేయుటకు నిలుచొని యుండిరి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని విశ్రాంతి తీసుకొనుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడని కొందరు మదీనా ప్రజలు కూడ అక్కడికి చేరుకొని హజ్రత్ అబూబకర్ (రజి)కు సలాంలు చేయసాగిరి. మిట్టమధ్యాన సమయం. ఎండలు మండుచుండెను. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్న చోటు కూడ ఎండ తీవ్రతకు గురిఅయ్యి నీడ కొంచం ప్రక్కకు వెళ్ళినది. ఇది గమనించిన హజ్రత్ అబూబకర్ (రజి) వెంటనే తన దుప్పటితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లకు నీడ పట్టుచుండిరి. అప్పుడు ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ అమర్ బిన్ ఔఫ్ వీధీలో 10 రోజుల కంటే ఎక్కువే బస చేసిరి. ధర్మబద్ధతతో కూడిన పునాది ద్వారా అక్కడ మస్జిద్ నిర్మించిరి. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివించిరి.

10 రోజుల తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల తమ ఒంటెపై సవారైనారు. ప్రజలు కూడ హుజూర్(స)తో కలసి నడవ సాగిరి. చివరికి ఇప్పుడు మస్జిద్ నబ్వీ వున్న చోట ఆ ఒంటె నిలిచినది. ఆ ప్రాంతములో కొందరు ముస్లిములు నమాజ్ చదివేవారు. ఆ మైదానంలో సుహైల్, సహల్ అను సోదరులు తమ ఖర్జూర ఫలములను ఎండబెట్టుకునేవారు. ఈ విశాల మైదానంలో ఈ ఇరువురు సోదరులు తమ ఖర్జూర పంటలను ఎండబెట్టుకునేవారు. పైగా ఈ ఇరువురు సోదరులు అనాథలు. ఈ ఇరువురు హజ్రత్ సఅద్‌బిన్ జురారా సంరక్షణలో ఉండిరి. ఆ ఒంటే ఆ విశాల మైదానంలో కూర్చుండిపోగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ అల్లాహ్ కోరుకున్నచో మా నివాస స్థలములు ఇక్కడే నిర్మించబడునని తెల్పిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇద్దరు బాలురను పిలిపించుకొని అక్కడ మస్జిద్ నిర్మించుటకు ఆ స్థల విలువను అడిగి తెలుసుకొనిరి. అందుకు ఆ ఇరువురు బాలురు ఓ రసూలుల్లాహ్! మేము ఈ భూమిని మీకు ఉచితంగా ఇస్తామని విన్నవించుకొనిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భూమిని ఉచితంగా భూమిని తీసుకొనుటకు నిరాకరించిరి. వారి నుండి కొనుగోలు చేసిన పిదపయే అక్కడ మస్జిద్ నిర్మించిరి. ఈ మస్జిద్ నిర్మాణము కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో పాటు ఇటికెలు మోసిరి. ఇటికెలు మోస్తు హుజూర్ (స) اَللّٰهُمَّ اِنَّ الْاَجْرَ اَجْرُ الْاٰخِرَةْ فَارْحَمِ الْاَنْصَارَ وَالْمُهَاجِرَ ఈ వాక్యాలను పఠించేవారు.

అనగా ఓ అల్లాహ్! నిజమైన ఫలితము పరలోక ఫలితమే. నీవు అన్సార్, ముహాజరల్లను కరుణించుము. (సహీ బుఖారి కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబి (స) ......3906)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఈ సంఘటనను తమ పద్ధతిలో ఇట్లు ప్రస్తావించిరి. వారిట్లు వ్రాసిరి.

" చివరికి మక్కాలో ముసల్మానులు లేకుండా వలస వెళ్ళారు. కేవలం కొందరు బానిసలు, స్వయముగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ అలీ(రజి) మాత్రమే మక్కాలో మిగిలి యుండిరి. మన చేతిలో నుండి మన వేట జారిపోవుచున్నారని తెలుసుకున్న మక్కా వాసులు, నాయకులు మరల ఏకమైయ్యారు. ఇక ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చడమే సమంజసమని తీర్మానించుకొనిరి. దేవుని కటాక్షం వలన వారు హత్య చేయలనుకున్న రోజు మరియు హుజూర్ (స) ప్రస్థానం చేయవలసిన రోజు ఒక్కటే నిర్ణయించబడింది. నిర్ణయిత రోజు చికటి పడుచుండగా మక్కా వారు హుజూర్ (స) ఇంటిని ముట్టడి చేయుటకు ప్రయత్నిస్తు ఏకమగుచుండిరి. అదే సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు తమ గృమము నుండి బయటికి వెళ్ళుచుండిరి. (ఒకవైపు మక్కా వారు ప్రోగుఅవుచుండిరి, మరోవైపు దైవాదేశంతో హుజూర్ (స) తమ గృహము నుండి బయటికి వెళ్ళుచుండిరి.) మక్కా వారి పన్నాగం ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసే ఉ ండవచ్చునని మక్కావారికి ఒకవైపు అనుమానం కూడ కలుగుచుండెను. అయినా కూడ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కన్నుల ముందు నుండే బయటికి వెళ్ళుచుండగా మక్కా వాసులు వీరు మరోవ్యక్తులను పొరపాటుపడిరి. ఫలితముగా వారు హుజూర్ (స)పై దాడి చేయకుండా తమ ఉద్దేశం ఇతరులకు తెలియకుండా ఉండుటకై హుజూర్ (స)కు కనిపించకుండా ఉండుటకు తమనుతాము దాచుకొనసాగిరి. వాస్తవానికి ఆ రాత్రికి ముందే రోజే ప్రస్థానం చేయాలని హజ్రత్ అబూబకర్(రజి)కు హుజూర్ (స) సందేశం అందించిరి. ఫలితముగా వారు (రజి) కూడ హుజూర్ (స)ను మక్కా నుండి కొద్ది దూరంలో నే కలుసుకొని ఇరువురు కలసి మూడు నాలుగు మైళ్ళదూరం ప్రయాణం చేసి సౌర్ అనే గుహ వరకు చేరుకొని అందులో ఆశ్రయం పొందిరి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా వీడి వెళ్ళిపోయారని మక్కా వారికి తెలియగానే వారు వెంటనే ఒక సైనిక బృందంను ఏర్పాటు చేసి హుజూర్ (స)ను వెంబడించుటకు పంపిరి. ఆ సైనిక బృందానికి ఒక ఆనవాళ్ళ అవగాహన గల వ్యక్తి ముందుండి వారిని సౌర్ అను గుహ వద్దకు తీసుకవచ్చెను. ఆ వ్యక్తి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురు తలదాచుకున్న ప్రదేశానికి సమీపించి వారితో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం ) ఉన్నచో ఒకవేళ ఈ గుహలో ఉండాలి లేదా ఆకాశంపైకెన వెళ్ళాలి అని సమాధానమిచ్చెను. అతని ఈ సమాధానాన్ని విన్న తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) గుండె వేగంగా కొట్టుకోసాగింది. అందుకని వారు(రజి) చాలా నెమ్మదిగా శత్రువులు మన తలల వద్ద ఉన్నారు, మరి కొంత సేపటిలో లోనికి ప్రవేశించెదరని ఆందోళనను వ్యక్తపరిచిరి. అందుకు హుజూర్ (స) లా తహజన్ ఇన్నల్లాహ్ మఅనా అనగా అబూబకర్ బయపడకుము, అల్లాహ్ మన ఇరువుతోనే ఉన్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) ఓ రసూలుల్లాహ్ ! నా ప్రాణాల గురించి నాకు ఎలాంటి భయము లేదు, కాని ఒకవేళ మీ ప్రాణాలకు ఏదేని చిన్న పాటి హాని జరిగినను ఈ ప్రపంచములో ఆధ్యాత్మికత, ధార్మికత రెండు కనుమరుగు అవుతాయి అనే భయమే నన్ను పీడిస్తుందని తెల్పిరి. అందుకు హుజూర్ (స) అలాంటిది ఏమి జరుగదు, ఇక్కడ మనమిద్దరమే లేము మనతో పాటు మన దైవం కూడ ఉన్నాడు కావున నీవు నిశ్చింతగా ఉండమని మరల ధైర్యమునిచ్చిరి. ఇకపై ఇస్లాంను అభివృద్ధి వర్ధాలని, వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా కూడ నిర్ణయించుకున్నాడు, మరోవైపు మక్కా వారికి ఇచ్చిన సమయం గడిచిపోయినది. కావున అల్లాహ్ తాలా మక్కా వారి కన్నులపై తెరను వేసెను. అందుకని మక్కావారు ఆ వ్యక్తిని హేళనచేస్తూ, ఇదేమైన దాచుకునే ప్రాంతమేనా? ఇక్కడ ఎవరైనా దాచుకుంటారా? ఇక్కడ చాలా పాములు, తెల్లు ఉంటాయి. బుద్ధి ఉన్నవారు ఎవరైనా ఇక్కడ దాచుకుంటారా? అని అవమానించిరి. ఆ విధముగా వారు ఆ గుహలోకి తొంగి చూడకుండానే వెనుదిరిగి వెళ్ళిపోయిరి.

రెండు రోజులు ఆ గుహలోనే తలదాచుకున్న తరువాత నిర్ణయిత ప్రణాళిక ప్రకారం రాత్రివేళ ఆ గుహ వద్దకు ఒంటెలను తీసుకరావడం జరిగింది. ఆ విధముగా వేగంగా పరుగెత్తే ఆ రెండు ఒంటలపై ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మిత్రులు హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురు మదీనాకు ప్రయాణమైనారు. ఒక ఒంటెపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు దారి చూపు వ్యక్తి కూర్చొనగా, మరో ఒంటెపై హజ్రత్ అబూబకర్ (రజి) వారి బానిస హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరా ప్రయాణించిరి. మదీనాకు బయలుదేరక ముందు వారు జన్మించినటు వంటి మరియు వారు సంభోదించబడినట్టి, మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం నుండి వారి పూర్వికులు నివసిస్తు వచ్చినటువంటి ఆ పవిత్ర నగరం మక్కా వైపు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును త్రిప్పి మక్కా ఎంతో బాధతో, చివరి చూపు చూస్తు ఓ మక్కా నగరమా! నీవు నాకు అన్ని నగరాలకన్న చాలా ప్రియమైన నగరానివి. కాని నీ ప్రజలు నన్ను ఇక్కడ ఉండ నివ్వడం లేదు అని సంభోదించిరి. అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) కూడ ఎంతో బాధతో ఈ నగర వాసులు తమ అవతారపురుషున్ని వెళ్ళగొట్టుచున్నారు, ఇక వీరు నాశనమైపోతారు అని మక్కా వైపు తిరిగి పలికిరి.

మక్కా వాసులు వారి (సల్లం) ను అన్వేషించుటలో విఫలమైనప్పుడు వారిట్లు ప్రకటించిరి. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా అబూబకర్‌ను సజీవంగా లేదా మృతులుగా మాకు అప్పగించిన వారికి 100 ఒంటెలను బహుమతిగా ఇచ్చెదము. ఈ ప్రకటన వార్త మక్కా చుట్టు ప్రక్కలలో గల తెగలకు కూడ పంపబడెను. కావున ఒక గ్రామీణ నాయకుడైన సురాఖ బిన్ మాలిక్ ఈ బహుమతి ఆశతో వారిని వెంబడించెను. అన్వేషించుచు అతడు మదీనా మార్గములో వారిని చూచెను. రెండు ఒంటెలపై నున్న వ్యక్తులను అతడు చూడగానే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహచరులని అతడు అర్థము చేసుకొనెను. కాని దారిలో గుర్రమునకు పెద్ద తట్టు తగిలినందున సురాఖ పడిపోయెను. సురాఖ తర్వాత ఇస్లాంలో చేరెను. అతడు తన ఈ సంఘటనను స్వయముగా ఇట్లు తెలిపేవాడు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 222, 224)

ఆ తరువాత సురాఖ తెల్పిన విషయాన్ని నేను ముందుగా ప్రస్తావించినట్లు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇక్కడ పేర్కొనిరి. ఆ తరువాత మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు వ్రాసిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు ఆమిర్ బిన్ ఫుహైరహ్ శాంతి పత్రము వ్రాసిచ్చిన తర్వాత సురాఖ తిరిగి వెళ్ళిపోవుచుండగా అల్లాహ్ తఆలా సురాఖ భవిష్యత్తును హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కళ్ళముందు చూపెను. సురాఖాతో హుజూర్(స) ఇట్లనిరి. నీ చేతికి కిస్రా కడియములు తొడగబడినప్పుడు నీ పరిస్థితి ఎట్లుండును?. కిస్రా బిన్ హుర్ముజ్ ఈరాన్ చక్రవర్తివా? అని అశ్చర్యముతో సురాఖ అడిగెను. అవునని వారనిరి. వారి ఈ భవిష్యవాణి సుమారు 16, 17 సంవత్సరముల తర్వాత ఒక్కొక్క అక్షరముతో సహా పూర్తయ్యెను.

సురాఖ ఇస్లాంను స్వీకరించి మదీనాకు చేరుకొనెను. రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ముందుగా హజ్రత్ అబూబకర్ (రజి) ఆ తరువాత హజ్రత్ ఉమర్ (రజి) ఖలీఫాలుగా ఎన్నుకోబడ్డారు. పెరుగుచున్న ఇస్లాం వైభవమును చూచి ఈరానీయులు ముస్లిములపై దాడులు చేయడం మొదలు పెట్టిరి. ఇస్లాం అణగదొక్కే బదులు వారే స్వయంగా ఓటమికి గురైరి. కిస్రా రాజధాని ఇస్లామీయ సైనికుల గుర్రముల పాదములతో తొక్కబడెను. ఈరాన్ నిధులు ముస్లిముల వశమయ్యేను. ఈరాన్ సాంప్రదాయము ప్రకారమే కిస్రా సింహాసనముపై కూర్చునే ముందు ధరించే ఆ కడియములు కూడ యుద్ధ సామాగ్రిలో ముస్లిములకు లభించెను. సురాఖ ముసల్మానుడు అయినా తరువాత అతడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసినప్పుడు జరిగిన వృత్తాంతమును ఎంతో గర్వముగా ముసల్మానులకు వినిపించేవాడు. ముసల్మానులు కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణిని గూర్చి అనగా సురాఖ ! నీ చేతికి కిస్రా కడియములు తొడగబడినప్పుడు నీ పరిస్థితి ఎలా ఉండును? కూడ ముసల్మానులందరికి గుర్తుండిపోయింది. హజ్రత్ ఉమర్ వద్ద ఆ యుద్ధ సామాగ్రి ప్రేవశపెట్టబడినప్పుడు కిస్రా కడియములను వారు చూచిరి. అప్పుడు వారికి పూర్వపు కాలమునాటి పరిస్థితులన్ని కన్నుల ముందు తిరుగసాగెను. దేవుని ప్రవక్త తమ జన్మస్థలంను వీడి మదీనాకు వచ్చినప్పుడు ముసల్మానులు బలహీనులుగా, దీనస్థితిలో ఉండేవారు. సురాఖ మరియు ఇతర వ్యక్తులు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సజీవంగానైన లేక వారి బౌతికకాయాన్నైనా మక్కావారికి అప్పగించి వారు ప్రకటించిన బహుమతిని పొంది ఏదో విధముగా వంద ఒంటెలకు యజమానులు కావాలనే ఆకాంక్షతోనే వారు హుజూర్ (స)ను వెంబడించిరి. ఆ కాలంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సురాఖతో ఇట్లనిరి! సురాఖ కిస్రా కడియములు నీ చేతికి తొడగబడినప్పుడు నీ పరిస్థితి ఎలా ఉండును?. ఎంత పెద్ద భవిష్యవాణి ఇది. ఎంత స్పష్టముగా చూశారు ఈ స్థితిని. ఎంతటి స్పష్టమైన రహస్యమిది?. కిస్రా కడియములను హజ్రత్ ఉమర్ (రజి) చూడగానే దైవ మహిమ వారి కనుల ముందు తిరిగెను. సురాఖను పిలవమని వారు ఆదేశించిరి. సురాఖ రాగానే కిస్రా కడియములను ధరించవలెనని హజ్రత్ ఉమర్ వారిని ఆదేశించిరి. ఓ దైవ ప్రవక్త ఖలీఫాగారు! బంగారము ధరించుట ముస్లిము పురుషులకు నిషేధమని సురాఖ విన్నవించుకొనెను. హజ్రత్ ఉమర్ ఇట్లనిరి. పురుషులు బంగారము ధరించకూడదు, ఇది వాస్తవమే, కాని ఇలాంటి పరిస్థితిలో నిషేదము కాదు. ఇలాంటి సందర్భాలలో ధరించడం తప్పుకాదు. పైగా నీ చేతులకు బంగారపు కడియములు ధరించి ఉన్నట్లుగా అల్లాహ్ తఆలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు చూపెను. కావున నీవు ఈ కడియములను ధరించుతావా లేక నేను నిన్ను శిక్షంచనా? ఎందుకనగా ఆ భవిష్యవాణి సగం పూర్తి అయినది, మిగిలినది కూడ పూర్తి చేయుటకు నీవు ఈ కడియములను ధరించవలసి యుండును. సురాఖ కేవలం ధార్మిక శాసన చట్టం వలన అభ్యంతరం వ్యక్తపర్చుచుండిరి. వాస్తవానికి వారు కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి అవుచుండగా చూడాలనే కోరికను కల్గి యుండిరి. ఆ కడియములను సురాఖ తమ చేతులకు ధరించెను. ఈ మహా గొప్ప భవిష్యవాణి పూర్తయినట్లు ముస్లిములు ప్రత్యక్షంగా తిలకించిరి. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, సంపుటి 20, పుట 222-226).

కొన్ని గ్రంథాల ప్రకారం సురాఖ బిన్ మాలిక్ కడియములు తొడిగించు పదాలను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేయుచున్నప్పుడు ఉచ్చరించలేదు, హునైన్ మరియు తాఇఫ్ యుద్దాల నుండి తిరిగి వస్తున్నప్పుడు జిఇరాన అనే ప్రాంతములో ఇట్టి పదాలతో భవిష్యవాణి చేసిరి.

(బుఖారి షర ఉల్ కరమాని, భాగము 14, పుట 178, కితాబు బద ఉల్ ఖల్క్, బాబ్ ఎలామాతున్నబువ్వత్, ఫిల్ ఇస్లామి, హదీస్, 3384ప్రచరుణ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1981).

కాని అనేక కథనాలు మాత్రం పైన తెల్పినట్లుగా ప్రస్థాన సమయంలోనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసినట్లు గలదు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్(రజి) ఇట్లనిరి.

ఆమిర్ బిన్ ఫుహైరహ్ ప్రస్థానము చేసి మదీనాకు చేరుకోగా అనారోగ్యానికి గురైనారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయగా వారు స్వస్థత పొందిరి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి వచ్చిన తరువాత హుజూర్ (స) అనుచరులు కొందరు అనారోగ్యమునకు గురైనారు. వారిలో హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ కూడ ఉన్నారు. వారిని పరామర్శించుటకు హజ్రత్ ఆయిషా (రజి) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. హజ్రత్ ఆయిషా (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) వద్దకు వెళ్ళి పరిస్థితిని తెలుసుకోగా వారు ఈ పద్యంను చదివి వినిపించిరి.

కుల్లు అమ్రిన్ ముసబ్బహున్ ఫి అహలిహి - వల్ మౌత్ అద్న మిన్ షిరాకి నఅలిఇ.

ప్రతి వ్యక్తి ఉదయం తన గృహములో మేల్కొన్నచో అతనికి శుభోదయం తెలుపడం జరుగుతుంది. నిజానికి మరణం అనేది అతని చెప్పుల గూడల కంటే కూడ దగ్గరగా ఉంటుంది. అనగా నిద్ర నుండి మేల్కోన్న తరువాత వారికి ఏదో ఒక రోజు మరణం కూడ ఇలాగే వచ్చునని వారు భావించెదరు.

ఆ తరువాత హజ్రత్ ఆయిషా (రజి) హజ్రత్ అమీర్ బిన్ ఫుహైరాను ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకోగా వారి పద్యంను చదివి వినిపించిరి.

ఇన్ని వజత్తుల్ మౌత ఖబల జౌకిహి- ఇన్నల్ జబాన హత్ఫుఊ మిన్ ఫౌకిహి.

నిశ్చముగా నేను మరణంను ముందే రుచి చూశాను. నిజానికి పిరికి మరణం దొంగచాటుగా వస్తుంది. అనగా ధైర్యవంతుడు ఎల్లప్పుడు మరణానికి సిద్ధముగా ఉంటాడు. పిరికి వాడే మరణానికి భయపడుతుంటాడు. ఆ తరువాత హజ్రత్ ఆయిషా(రజి) హజ్రత్ బిలాల్ (రజి)ను పరామర్శించుటకు వెళ్ళగా వారి పద్యమును వినిపించిరి.

యా లైత షిఇరి హల్ అబియితన్న లైలతన్ - బిఫజ్జిన్ వ హౌలి ఇజ్ఖిరున్ వ జలీలున్.

బహుశా ఏదేని రాత్రి మక్కాలోని లోయలో నిద్రించే రోజు వస్తే ఎంత బాగుండును, నా చుట్టు ప్రక్కల ఇజ్ఖీర్ మరియు జలీల్ అనే గడ్డి






ఉన్నచో ఎంత బాగుండును. ఆ తరువాత మరల వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఆయా అనుచరుల స్థితిగతులు, వారి అభిప్రాయలను తెలిపిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశము వైపు చూచి ఇట్లు ప్రార్థన చేసిరి.

اَللّٰھُمَّ حَبِّبۡ اِلَیۡنَا الۡمَدِیۡنَةَ کَمَا حَبَّبۡتَ اِلَیۡنَا مَکَّةَ واشد اَللّٰھُمَّ بَارِکۡ لَنَا فِیۡ صَاعِھَا وَفِیۡ مُدِّھَا وَانۡقُلۡ وَبَاھَا اِلٰی مَا یعا

అనగా ఓ అల్లాహ్! మాకు మక్కాను ప్రియమైనదానిగా చేసినట్లే మదీనాను కూడ ప్రియమైనదిగా చేయుము. లేదా అంతకంటే ఎక్కువ. ఓ అల్లాహ్! మా కొరకు దీని పంట ఫలములలో శుభము కలిగించుము. మదీనాను మా కొరకు ఆరోగ్యవంతముగా చేయుము. ఈ అనారోగ్యము గాలిని మా నుండి దూరము చేయుము.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 10, పుట 101-102, హదీస్ 25092), కథకులు హ్రజత్ ఆయిషా(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008).

ఆమిర్ బిన్ ఫుహైరహ్ బిరె మవూన సంఘటనలో అమరులైరి. వీరు బ ఇరే మవూన ఘటణలో అమరులైనప్పుడు హ్రజత్ ఆమిర్ బిన్ ఉమయ్యా జమ్రి బంధించబడెను. ఆమిర్ బిన్ తుఫైల్ హతమార్చబడిన ఒక వ్యక్తి ని చూపిస్తూ ఇతడు ఎవరని ప్రశ్నించిరి?. అందుకు ఆమిర్ బిన్ ఉమయ్యా వారు హ్రజత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ అని సమాధానమిచ్చిరి. మరల ఆమిర్ బిన్ తుఫైల్ ఇట్లనిరి. ఇతడు అనగా ఆమిర్ బిన్ ఫుహైరహ్ మరణించినప్పుడు ఆకాశం వైపు తీసుకవెళ్ళడంను నేను చూశాను. కాని ఇప్పుడు మాత్రం వీరు భూమ్యాకాశముల మధ్య ఉన్నారు. మరల వారు నేలమీదికి దిగి వచ్చారా? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయం తెలియగానే హ్రజత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ అమరులైన విషయంను అనుచరులకు తెలిపిరి. వారు అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు. ఓనా సంరక్షకుడా! మేము మీతో సంతోషముగా ఉన్నామని, నీవు మాతో సంతోషముగా ఉన్నావని మా గురించి మా మిత్రులకు తెలియజేయుము, కావున అల్లాహ్ తాలా వారిని గూర్చి సమాచారంను అందజేసెను. (సహి బుఖారి కితాబుల్ మఘాజి హదీస్ 4093)ఇది కూడ బుఖారికి చెందిన హదీస్‌యే. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చూపించిన విధముగా పరులకు కూడ అల్లాహ్ తాలా ఈదృశ్యమును చూపించెను.

హ్రజత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్‌ను ఎవరు హత్యచేశారనే విషయంలో భిన్నకథనాలు గలవు. కొందరు మాత్రం ఆమిర్ బిన్ తుఫైల్ హతమార్చినాడని చెప్పుకొచ్చారు.

(అల్ ఇస్తియాబ్ సంపుటి 2, పుట 796, ఆమిర్ బిన్ ఫుహైరాహ్, ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992)

ఆమిర్ బిన్ తుఫైల్‌యే వారిని ఎవరు హతమార్చారని ప్రశ్నించిరి. ఇతడు శత్రువుల వర్గానికి చెందినవాడు. ఇతర కథనాల ద్వారా తెలియునదేమనగా, వారిని జబ్బార్ బిన్ సల్మా హతమార్చినారు. మొత్తానికి వీరు బ ఇరే మవూనా ఘటణలో వీరమరణం పొందారు. (ఇస్తియాబ్ సంపుటి 1, పుట 229-230, దారుల్ జీల్ 1992).

హ్రజత్ ఆమిర్ బిన్ ఫుహైరహ్ రజి అమరత్వ సంఘటనను తెలుపుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి, ఇట్లు తెలిపిరి.

ఇస్లాం ఖడ్గముతో విజయము సాధించలేదు. హృదయములను ఆకట్టుకునే, ప్రవర్తనలలో అద్భుత మార్పు సృష్టించే గొప్ప బోధనతో ఇస్లాం విజయము సాధించెను. ఒక అనుచరులు ఇట్లు ఉల్లేఖించిరి. నేను ఇస్లాంలో చేరడానికి ఏకైక కారణమిట్లు గలదు. మోసమునకు పాల్పడుచు ముస్లిముల 70 చదువరులను హతమార్చిన తెగలో నేను అతిథిగా వుంటిని. ముసల్మానులపై వారు దాడి చేసినప్పుడు కొంత మంది గుట్టలపైకి ఎక్కగా, మరి కొందరు వారితో పోరాడసాగిరి. శత్రువులు అధిక సంఖ్యలో ఉన్నారు, ముసల్మానులు చాలా తక్కువ సంఖ్యలో ఎలాంటి ఆయుదాలు, సామాగ్రి లేకుండా ఉన్నారు. అందుకే వారు ఒక్కొక్కరి చోప్పున ముసల్మానులందరిని హతమార్చారు. చివరికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రస్థానం చేసినటువంటి హ్రజత్ అబూబకర్ (రజి) స్వతంత్ర బానిస మిగిలి యుండెను. వారి పేరు ఆమిర్ బిన్ ఫుహైరహ్. చాలా మంది కలిసి వారిని పట్టుకొనిరి. మరో వ్యక్తి గట్టిగా వారి యదలో బర్ఛిని దించెను. బర్ఛి తగలగానే వారి నోట فزت ورب الكعبة అనగా కాబా దేవుని ప్రమాణముగా నేను సఫలమైనాను అని వారి నోట వెలువడెను. వారి నోట ఈ వాక్యము వినగానే నేను చాలా ఆశ్చర్యానికి గురైతిని. ఈ విషయమును ఆ శత్రువు మూకాకు చెందిన వారిలో ఆతిథ్యం పొందిన వ్యక్తి తరువాత ఇస్లాంను స్వీకరించి ఈ విషయమును తెల్పుచున్నారు. ఒక వ్యక్తి తమ బంధువులతో దూరంగా, తమ భార్యా పిల్లలతో దూరంగా ఇంతటి ఘోర ఆపదలో చిక్కుకొన్నాడు. బర్ఛి అతని యదలో దిగినది. అయినను అతడు మరణించే సమయమున కాబా దేవుని ప్రమాణముగా నేను సఫలమైనాను అని మాత్రమే అన్నాడు. ఇతడు ఏమైనా పిచ్చివాడా?. కావున నేను అతడు ఎందుకు ఇలాంటి పదాలను ఉచ్చరించాడని,మరి కొంత మందిని ఈ విషయమును గూర్చి అడిగి తెలుసుకున్నాను. అందుకు ఒక వ్యక్తి నీవు వాస్తవాన్ని గ్రహించలేదు, నిజానికి ఈ ముసల్మానులు పిచ్చివారే. దైవ మార్గంలో వీరు మరణించినచో వీరితో దేవుడు సంతోషపడునని వీరి నమ్మకం. దానినే వీరి సఫలీకృతంగా భావిస్తుంటారు. దీని వలన నేను ఎంతో ప్రభావితమైతిని. వీరి కేంద్రమునకు చేరి, స్వయంగా వీరి మతము గురించి తెలుసుకుంటానని సంకల్పించితిని. కావున నేను మదీనా చేరుకొని ఇస్లాంలో చేరితిని. అనుచరులు ఇలా తెల్పిరి. ఒక వ్యక్తి చాతిలో బర్ఛీ దించడం జరుగుతుంది.అతడు తన గ్రామానికి, తమ కుటుంబ సభ్యులకు చాలా దూరంలో ఉంటాడు. అతని నోటి నుండి ఫుజ్‌తు వ రబ్బిల్ కఅబతి అని వెలువడుతుంది. ఆ దాడి తరువాత ఆ దృశ్యాన్ని చూఇన వ్యక్తి ఇస్లాంను స్వీకరించి ఆ ఘటనను గూర్చి తెల్పుచూ ఫుజ్‌తు వ రబ్బి కఅబతి అనే పదంను ఉచ్చరిస్తూనే అతని శరీరం కంపిస్తుంది. కన్నుల వెంట కన్నీరు రాలును. దీనిని చూసిన తరువాత తెలియునదేమనగా ఇస్లాం కేవలం దాని ప్రత్యేకతల వలన వ్యాపించినది కాని ఎలాంటి ఒత్తిడితో కాదు.

(సెహ్‌రే రూహాని, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 250-251)

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. యుద్ధములలో అమరులగుటను అనుచరులు ఎంతో సుఖము, సంతోషముగా భావించేవారు. యుద్ధములో వారికి కలిగిన బాధను దుఃఖముగా కాక సుఖముగా భావించేవారు. హ్రజత్ అబూబకర్, ఆంహ్రజత్ సల్లల్లాహు

| హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు."<br>(ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

అలైహి వసల్లంకు సేవ, వారితో కలిసి ప్రస్థానము చేయు అవకాశము పొందిన ఇతరులతో పాటు ఆమిర్ బిన్ ఫుహైరా ప్రత్యేకంగా అదృష్టవంతులు, వీరు విశ్వసనీయతకు దర్పణంగా నిలిచి ప్రతి సందర్భమున విశ్వసనీయతను చూపిరి, అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను సదా పెంచుగాక! (ఆమీన్)

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

**జల్సా సీరతున్నబీ (స.అ.స),**

***పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్***

అల్లాహ్ తఅలా దయ వల్ల ది॥11-2-2019న జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పశ్చిమ గోదావరి జిల్లాలో జల్సా సీరతున్నబీని ఘనంగా నిర్వంచిడం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియ బంగారమ్మ పేట అధ్యక్షత వహించగా, పశ్చిమ గోదావరి జిల్లా॥ ముబల్లిగ్ ఇంచార్జ్ గౌ॥ ముహమ్మద్ సిరాజ్ గారు ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సమావేశం తిలావత్ ఖుర్ఆన్ కరీమ్‌తో ప్రారంభించడం జరిగింది. గౌ॥ ముహమ్మద్ ఖలీల్ గారు ఖురాన్ పఠణము చేసినారు. అనంతరం గౌ॥ ఖాదర్ వలీ, రాజంపాలేం వారు నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ మస్తాన్ పాషా (మొఅల్లిమ్ సిల్‌సిలా, అడ్డరోడ్)గారు "హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర నమాజ్ స్థాపన వెలుగులో"అనే అంశంపై ఉపన్యాం చేసినారు. రెండం ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఇస్మాయిల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా బంగారమ్మ పేట)గారు "హజ్రత్ ముహమ్మద్ (స) జీవిత చరిత్ర మానవ విలువల స్థాపన వెలుగులో"అనే అంశంపై ప్రసంగించినారు. మరియు మూడవ ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ)గారు "హజ్రత్ ముహమ్మద్ (స) అవతరణ యొక్క ముఖ్యోద్ధ్యేశ్యం" అనే అంశంపై ప్రసంగించినారు. అనంతరం గౌ॥ ముహమ్మద్ మస్తాన్ పాషా (మొఅల్లిమ్ సిల్‌సిలా, అడ్డరోడ్)గారు "రసూలుల్లాహ్ (స)పై నఅత్"ను మధుర స్వరంతో ఆలపించి వినిపించినారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన పశ్చిమ గోదావరి జిల్లా॥ ముబల్లిగ్ ఇంచార్జ్ గౌ॥ ముహమ్మద్ సిరాజ్ గారు "హజ్రత్ ముహమ్మద్ (స) అవతరణ మరియు మన కర్తవ్యం" అనే అంశంపై తన విలువైన సందేశాన్ని అందించినారు.

ఈ జల్సాలో జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పట్టిసీమ, చిట్యాల, ఎల్.ఎన్.డి పేట మరియు కొవ్వూరు పాడు గ్రామాలకు చెందిన స్త్రీ, పురుషులు సూమారు 80మంది పాల్గోన్నారు. చివరిగా గౌ॥ ముహమ్మద్ ఇస్మాయిల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా బంగారమ్మ పేట) ఈ జల్సాకు వచ్చిన వారందరికి కృతఘ్నతలు తెల్పినారు. అనంతరం గౌ॥ ముఖ్యాతిధి ముహమ్మద్ సిరాజ్ గారు దుఆను చేయించి జల్సాను ముగించినారు.

**ఇట్లు**

**ముహమ్మద్ ఇస్మాయిల్,**

(మొఅల్లిమ్ సిల్‌సిలా బంగారమ్మ పేట),

చరవాణి; 9908432133, 9848412436.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్

Love for All Hatred for None

9949356387
9949146660



**మస్రూర్ హోటల్**

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి.**

**సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఎప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాద్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వఛనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్ధుడు, స్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

(12వ పేజి తరువాత)

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " మేము అందరికి శాంతి సందేశమును ఇస్తున్నాము, మేము ప్రజలకు జీవితాన్ని ఇస్తున్నాము కాని వారి ప్రాణాలను తీసుకోవడం లేదు" అని తెల్పిరి.

ఇద్దరు ప్రొఫెసర్ల భేటి కార్యక్రమము హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో 1 గంట 30 నిమిషాల వరకు కొనసాగింది. తరువాత ఆ ఇరువురు అతిథులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందినారు.

**నేపాల్ బృంధంతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ తరువాత నేపాల్ నుండి వచ్చిన బృంధసభ్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యే అదృష్టమును పొందారు. జల్సా సాలాన యు,కే లో పాల్గొనుటకు నేపాల్ నుండి ఆరు సభ్యులు గల ఒక బృంధం వచ్చింది. ఆ ఆరుగురిలో ముగ్గురు ముస్లిమేతర అతిథులు గలరు. వారిలో ఒకరు డా॥ మీలాన్ మహాజన్ గారు, వీరు బౌద్ధమతస్థులు , మరియు Head of Ear care nepal కాగా, మరొకరు గౌ॥ నరేష్ శక్యా గారు, వీరు కూడ బౌద్ధమత పరిశోదకులు, ఉపాధ్యాయులు. మూడవ అతిథి గౌ॥ డా॥ గోవిందా ఉపాధ్యాయ్ గారు, వీరు హైందవ ధర్మానికి చెందిన వారు. మరియు ఖాట్మాండ్‌కు చెందిన త్రిభువన్ విశ్వవిద్యాయములో తత్వజ్ఞానం మరియు మనస్థత్వ శాస్త్రీయ ఆచార్యులు.

బృంధ సభ్యులు " మేము మొదటి సారిగా ఇస్లాంను గూర్చి తెలుసుకుంటున్నాము" అని తమ అభిప్రాయమును వ్యక్తపర్చగా, హుజూర్ అన్వర్ " అహ్మదియ్య జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రవేశపెట్టును " అని వారికి ధైర్యము నిచ్చిరి.

మరల అతిథులు " జల్సా సాలాన చాలా అద్భుతముగా నిర్వహించడం జరిగింది. ఈ జల్సాతో మేము ఎంతగానో ప్రభావితులమైనాము, 30 వేల మంది ఒకే చోట సమావేశమయ్యే ఇలాంటి దృశ్యమును గతంలో మేము ఎన్నడు చూడలేదు. ఏర్పాట్లన్నియు తాత్కాలికముగా చేసినవైనను, ఎలాంటి లోపాలు కనిపించలేదు. పనులన్ని చాలా చక్కగా, పద్ధతిగా చేసి చూపారు." అని తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి.

అందుకు హుజూర్ అన్వర్ గారు " జల్సా సాలానలో మీరు చూసిన ఏర్పాట్లన్ని స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు ప్రతి రూపాలు." అని సమాధానం ఇచ్చిరి.

బృంధ సభ్యుల బస ఏర్పాట్లు జామియా అహ్మదియ్య లండన్‌లో చేయడం జరిగింది. అతిథులు " మాకు ఎన్నో రకాల సౌకర్యాలను కల్పించి, ఎంతో ఉత్తమమైన సేవలు అందించారని" అక్కడ సేవలందిస్తున్న జామియా విద్యార్థుల సేవలను కొనియాడారు.

ఆపై ప్రొఫేసర్ డా॥ గోవిందా గారు " హుజూర్ అన్వర్ గారి ప్రసంగం నాలో తలెత్తే ప్రశ్నలన్నింటికి సమాధానాలను ఇచ్చిందని, హుజూర్ గారి ప్రసంగం నా విజ్ఞానం, వివేకము పెరుగుదలకు దోహదపడింది " అని తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి.

Head of Ear care nepal గారైన డా॥ మీలాన్ మహాజన్ గారు జల్సాను గూర్చిన తన అభిప్రాయాలను తెల్పుచు ఇట్లనిరి: "జల్సా ఏర్పాట్లన్నింటిని చూసి నేను ఆశ్చర్యపోయాను, ప్రత్యేకించి ఈ పనులన్ని స్వచ్ఛంధముగా చేసారని తెలుసుకున్నాక నా ఆశ్చర్యానికి అవదులు లేకుండా పోయేను. ఇంతటి ఉత్సాహం గల యువకులను చూసినచో ఆశ్చర్యపోవలసిందే. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము కూడ వర్ణనాతీతం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ గారిని కలుసుకోవడానికి ముందు, వారు కూడ ఇతర ధార్మిక ప్రాధాన నాయకుల వలే మితభాషి, కఠినత్వం గలవారిని భావించాను. కాని వారితో సంభాషించిన తరువాత వారు ఎంతో వినమ్రత గల వారని, స్నేహపూర్వకముగా సంభాషించు వారని తెలిసింది."

బౌద్ధమత పరిశోధకులు, ఉపధ్యాయులైన గౌ॥ నరేష్ శక్యా గారు తమ శ్రీమతితో జల్సాలో పాల్గొనిరి. వారు కూడ జల్సా సాలానను గూర్చిన తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తపర్చిరి: "ఈ జల్సా శుభములు జల్సాలో పాల్గొనుటకు ముందే బహిర్గమైనాయి. ప్రతీది సవ్యముగా, సక్రమముగా కొనసాగుచుండెను. " యువకులు సేవా దృక్పథంను, ఉత్సాహంను చూసి ప్రభావితులై మరల ఇట్లనిరి: " ఈ సేవా దృక్పథం అహ్మదీయ జమాఅత్ మరియు బౌద్ధమత ధర్మమును వేరు చేసి చూపుచున్నది. ఎందుకనగా బౌద్ధమతంలో ఇలాంటి సేవా దృక్పథం గలవారు లేరు. అహ్మదియ్య జమాఅత్ ఇమాంను కలసిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గలవారని తెలుసుకున్నాము, ఇతరుల మనోభావాలను, ఆలోచనలను పసిగట్టే అద్భుత నేర్పు కలదని నిస్సంకోచంగా చెప్పవచ్చును. ఇంత పెద్ద సమాజానికి వారు నాయకులైనను, ఒదిగిన లక్షణం వారిలో చాలా గలదు."

హైందవ ధర్మానికి చెంది, ఖాట్మాండ్ విశ్వవిద్యాలయములో తత్వజ్ఞానం మరియు మనస్థతత్వ శాస్త్రమును బోధించు ఆచార్యులు గౌ॥ డాక్టర్ గోవిందా ఉపాధ్యాయే గారు తమ అభిప్రాయమును వ్యక్తపర్చుతు ఇలా తెల్పిరి: " ఇస్లాం, అహ్మదియ్య సమాజం ఉన్నా కూడ ప్రజలు ఎందుకు ఉగ్రవాదులుగా మారుచున్నారనే విషయం నన్ను ఇంకా కలవరపెడుతుంది. అహ్మదియ్య జమాఅత్ సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు వ్యాపింపజేయవలసిన అవసరం ఉన్నది. అహ్మదియ్య జమాఅత్ మావన జాతికే ఆదర్శవంతమైన సమాజం."

నేపాల్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి గం॥ 1:45 ని॥ వరకు కొనసాగింది. చివరికి బృంధ సభ్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

**అమెరికా సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ కార్యక్రమము తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మహమూద్ ప్రాంగణమునకు వెళ్ళిరి, కార్యక్రమము ప్రకారం అమెరికా నుండి వచ్చిన బృంధ సభ్యులు హుజూర్ అన్వర్ గారితో సమావేశమయ్యారు. ఈ సంవత్సరము అమెరికా నుండి 50 మందితో కూడిన ఒక బృంధం జల్సాలో పాల్గొన్నది.

జల్సా ఏర్పాట్లను గూర్చి హుజూర్ అన్వర్ బృంధ సభ్యులను అడిగి తెలుసుకోగా, సభ్యులు " ఏర్పాట్లన్నియు చాలా బాగా ఉన్నాయని,

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

ఈ జల్సా మాలో ఆధ్యాత్మిక పరివర్తనంనకు కారణమైనదని, ప్రత్యేకించి హుజూర్ అన్వర్ గారి ప్రసంగం మా హృదయాలను ఎంతగానో ప్రభావితం చేశాయి." అని సమాధానం ఇచ్చిరి.

బృంధ సభ్యులలో ఒక నూతన అహ్మదీయుడు కూడ గలడు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారిని ఉ ద్దేశించి ఇట్లనిరి: "మీ పఠనమును విశృతపర్చుటకు జమాఅత్ లెటరేచర్స్‌ను చదవుము, తమ పఠణములో అధికముగా లెటరేచర్స్‌ను భాగసామ్యము చేసుకొనుము. " సభ్యులలో గల అహ్మదీ మహిళ శ్రీమతి జమీలా రౌలాష్టడ్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి: " నేను జల్సా కార్య క్రమాలన్నింటితో చాలా ప్రభావితురాలి నైయ్యాను. ప్రతి కార్యక్రమము సవ్యముగా కొనసాగుచుండెను. 38వేల మందితో కూడిన సమావేశములో కూర్చునానే భావనయే నాకు రాలేదు. ఇంత పెద్ద ఎత్తులో ప్రజలు ఏకమైనను సౌకర్యాలలో మాత్రం ఎలాంటి చిన్న పొరపాటు కూడ కనిపించలేదు. జల్సాలో నెలకొన్న సోదరభావము కూడ వర్ణణాతీతం. ఎంతో మంది నూతన మహిళలతో నా పరిచయం పెరిగింది. ఎంతో మంది సోదరిమణులతో నాకు ఒక అనుబంధము ఏర్పడింది. అహ్మదియ్య జమాఅత్ ఒక అంతర్జాతీయ్య జమాఅత్ అనే విషయం నేను విన్నాను. కాని ఈ జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ స్థాయికి చెందినదని అర్ధమైనది. వివిధ దేశాల రంగురంగుల జండాలను ఎగరవేడంను చూసినచో మదిలో ఏదో తెలియని అనుభూతి కల్గినది. జండాలనే గాకా వివిధ దేశాల ప్రజలను కలుసుకోవడం వలన నాతో ఒక నూతనత్వం ఏర్పడినది. ఈ జల్సా జ్ఞాపకాలు జీవితాంతం నాకు గుర్తిండిపోతాయి. ఇదే నా చివరి జల్సా కాకూడదని నేను ప్రార్థిస్తున్నాను, కాని మొదటి జల్సా అనుభూతి జీవితాంతం గుర్తిండిపోతుంది.

అమెరికాకు చెందిన మరొక మిత్రులు ఎహ్‌సాన్ నగ్యూయన్ గారు కూడ ఆ బృంధంలో ఒకరు. వారు జల్సాను గూర్చి తన అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: " జల్సా ఆరంభము నుండి ముగింపు వరకు చాలా బాగా కొనసాగింది. ఎందరో నూతన అహ్మదీయులతో నాకు పరిచయం ఏర్పడింది. హుజూర్ అన్వర్ గారి ఆధ్వర్యములో నమాజ్ సల్పు భాగ్యము లభిస్తుందని నేను కలలో కూడ ఊహించలేదు. నిజానికి ఇదొక అదృష్టము. ఈ నా ప్రయణంలో నాకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. మరి కొన్ని రోజులు ఇక్కడ ఉండాలని, పదే పదే హుజూర్ గారిని కలువాలనే ఆలోచనయే నన్ను బాధిస్తున్నది.

అమెరికా బృంధ సభ్యులలో ఒక మహిళ అతిథురాలు గలదు. వారి పేరు రాహిలా ఫారూఖ్. వాస్తవానికి వారు హుందురూస్ దేశానికి చెందిన వారు. వారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఇట్లనిరి: "నేను మొదటి సారిగా ఇలాంటి జల్సాలో పాల్గొన్నాను. కాని ఇకపై ప్రతి సంవత్సరము ఈ జల్సాలో పాల్గొనుటకు కొద్ది కొద్దిగా ధనమును ప్రోగు చేసుకుందును. మనమందరము వివిధ దేశాలకు చెందినవారమైన, వివిధ భాషలను మాట్లాడువారమైన విశ్వాసం, అభిమానం అనే బంధముతో ఒకే కుటుంబముగా వ్యవహరిస్తున్నాము. "

అదే విధముగా సున్ని జమాఅత్‌కు చెందిన మరొక అహ్మదీయేతర అమెరికన్ మిత్రులు రాబార్ట్ సలామ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: ''ఇంతటి మహత్తర కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇంతటి సోదరభావము, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల విశ్వాసంను గతంలో నేనెక్కడ ఈ స్థాయిలో చూడలేదు. నేను పొందిన అనుభూతికి హద్దులు లేవు. అల్లాహ్ తాలా మీ అందరికి తగిన ప్రతిఫలము నొసంగుగాకా!. రాబోవు సంవత్సరపు జల్సాలో కూడ పాల్గొనుటకు నేను తప్పకుండా ప్రయత్నిస్తాను."

అమెరికా బృంధంలో గల మరొక మిత్రులు సాజిదుల్లాహ్ తండ్రి ఖలీల్ అబ్దుర్రషీద్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపర్చిరి: "ఈ జల్సాలో నేను పొందిన ప్రేమానురాగాలు నా జీవితమంతయు చెరగని గుర్తులుగా మిగిలి పోవును. ఈ ప్రేమానురాగాలను నేను ఇతరులకు కూడ పంచెదను. జల్సా ఏర్పాట్లు నిర్వహించడం ఎంతో అద్భుతకార్యం. జల్సా నిర్వాహాణకు ప్రణాళికను సిద్దం చేయడం, ఆ ప్రణాళిక ఆచరణాత్మక రూపం దాల్చుటకు కృషి చేయడం మన ఊహకందని కఠిన కార్యము. "

ఆఫ్రికాకు చెంది, అమెరికాలో ఉంటున్న ఒక అహ్మది మహిళ అతిథురాలు ఆసిమా వైజ్ గారు కొంత కాలముగా జమాఅత్‌కు దూరముగా ఉంటున్నారు. వారు ఈ జల్సాలో పాల్గొని తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపర్చారు. "అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ నలుమూలల వరకు వ్యాపించింది. ఈ వాస్తవాన్ని మనము మన కన్నులతో చూసినచో ఎంతో ఆశ్చర్యము కల్గుతుంది. వర్తమాన ఖలీఫా గారు అనేక విషయాలలో మనకు మార్గదర్శనము చేసిరి. ఆ సూచనలను నేను నా రోజువారి జీవితంలో తప్పక పాటించుటకు ప్రయత్నించెదను. ఈ జల్సా కోసం నేను చేసిన ప్రయాణంను నా జీవితంలోని అత్యంత అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రయాణముగా భావించెదను. వాస్తవానికి ఇది నేను జల్సాలో పాల్గొనడం ఇదే మొదటి సారి అయినను చివరిది కాకూడదని దుఆ చేస్తున్నాను. నేను తిరిగి వెళ్ళి నమాజ్‌లు, దుఆలు క్రమం తప్పకుండా చేయుదును. జామియా అహ్మదియ్య, మస్జిద్ ఫజల్, ఇతర ప్రాంతాలలో నా సోదరీమణులు నాకు ఎంతగానో సేవలు చేసిరి. మీ అందరికి నేను మనస్ఫూర్తిగా కృజ్ఞతలు తెల్పుచున్నాను. "

ఒక అరబ్ నూతన అహ్మది మిత్రులు తారిఖ్ దజాని గారు తమ శ్రీమతితో (సున్ని వర్గముకు చెందిన వారు) పాటు తమ ముగ్గురు పిల్లలతో జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఇలా తెల్పిరి: " నేను ఎంతగా ప్రయత్నించినను జల్సా యొక్క ఈ ఆధ్యాత్మిక ప్రభావమును పదాలలో వెల్లడించ లేకపోవుచున్నాను. ఇది పూర్తిగా ఆధ్యాత్మికతతో కూడినది, ఇందులో ప్రాపంచికత ఏ మాత్రము కనిపించలేదు. అందుకోసమే ఈ అనుభూతిని ఎలా వ్యక్తపర్చాలో తెలియడం లేదు. ఇలాంటి అద్భుత అనుభూతిని నేను నా జీవితంలో తొలిసారిగా అనుభవించాను. "

అమెరికాకు చెందిన బృంధలో ముహమ్మద్ దీన్ మరియు హలీమ దీన్ గార్లు ఇరువురు గలరు. వారు వాస్తవానికి గయానా దేశానికి చెందిన వారు. మరియు సున్ని వర్గీయులు. వారివురు తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్త పర్చిరి: "సేవకులందరు మా అవసరాలను తీర్చుటకు వారి శక్తికి మించి ప్రయత్నించారు. అహ్మదీయేతరులమైనందున ఈ జల్సా ప్రభావం మా జీవితాంతం మా మదిలో పదిలముగా ఉంటుంది. నలువైపుల గల ప్రేమానురాగాలు, ఆప్యాయత అనుబంధాలు ఐక్యతకు నాంది పలికాయి. ఖలీఫా గారి ప్రసంగాలను వినడం వలన మాలో ఆధ్యాత్మిక సృజించింది. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము మా అందరిని ఆకట్టుకుంది."

" ఖలీఫాను కలుసుకోవడం ఈ ప్రయాణం యొక్క ప్రత్యేకత. వారిని కలుసుకున్న తరువాత మాలో ప్రశాంత కల్గింది. అవకాశం లభించినచో మరొకసారి కలుసుకోవాలనే ఆకాంక్ష మాలో పెరిగిపోతుంది. జల్సాను విజయవంతం చేయుటకు కృషి చేసిన వారందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము."

2గం॥ 10 ని॥ వరకు అమెరికా బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి సమావేశం కొనసాగింది. చివరికి సభ్యులందరు కలసి హుజూర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਕਾਦੀਆਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 21 FEB 2019 Issue No. 08

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(హుజూర్ అన్వర్ పర్యటణల నివేదిక)**

కిరోషియా బృంధంలో గల "అంతర్జాతీయ వ్యాపార నిర్వాహణకు చెందిన" ఒక విద్యార్థి మారిన్ క్రిష్టోలోవిక్ గారు కూడ జల్సాలో పాల్గొనిరి. వారు జల్సా నిర్వాహణను చూసి, జమాఅత్ సభ్యుల ప్రేమాభిమానాలు, స్వచ్ఛతతో చాలా ప్రభావితులైరి. వారిట్లనిరి: జల్సా సమయంలో చిన్న పిల్లలు ఎంతో అభిమానంతో, స్వచ్ఛతతో నీళ్ళను పంపిణీ చేస్తున్న దృశ్యం, వాతవరణం అనుకూలముగా లేకున్నను ట్రాఫిక్‌ను అదుపులో పెట్టుచూ, పార్కింగ్ నిర్వహిస్తున్న విధానం, పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచే కార్యక్రమము మొ॥నవి నాపై చెరగని ముద్రను వేశాయి. మరల వారిట్లనిరి: నేను మొదటి సారిగా అహ్మదీయ జమాఅత్ జల్సాలో పాల్గొన్నాను. కాని ఈ జ్ఞాపకాలను నేను నా జీవితమంతయు మర్చిపోలేను.

కిరోషియా బృంధంలో ఆర్థిక శాస్త్రమును చదువుచున్న ఒక విద్యార్థిని కూడ గలదు. వారిట్లనిరి: నేను మొదటి సారిగా ఈ జల్సాలో పాల్గొన్నాను. అహ్మదియ్య జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాంను వ్యాపింప జేయుచున్న విధానం మరియు సహనం, ఓర్పు, ప్రేమాభిమానాల పాఠాలను నేర్పుచున్న విధానలవైపు ఇతర ముస్లింలు కూడ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఎంతైన గలదు. అహ్మదీయ సందేశం సత్యవంతమైనది. ప్రభావంతమైనది. ఇతర ముస్లింలు అతి తర్వగా తమ తప్పును తెలుసుకుంటారు, మరియు అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాంను వారు స్వీకరించెదరని నేను భావిస్తున్నాను.

మెసిడోనియా నుండి వచ్చిన ఒక పాత్రికేయులు " టోని ఆయివోసకి" గారు రెండవ సారి జల్సాలో పాల్గొనిరి. వారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: వర్షం వలన అనేక సమస్యలు ఎదురైతాయని నేను భావించాను. ఎందుకనగా గత సంవత్సరం వాతవరణం చాలా బాగా ఉంది. కాని జల్సా నిర్వాహకులు ఈ సమస్యను ఎంతో అద్భుతముగా పరిష్కరించారు. అదే విధముగా హెూటల్‌లో చేసిన బస ఏర్పాట్లు, రవాణ ఏర్పాట్లు ఎంతో అద్భుతముగా ఉన్నాయి. ఒక పాత్రికేయునిగా నేను అన్ని చోట్లకు వెళ్ళి, రికార్డింగ్ చేసే అనుమతి కూడ నాకు కల్పించారు. అంతర్జాతీయ మీడియా కూడ జల్సా విషయంలో మాకు చాలా సహాయంను అందించింది. మేము రికార్డింగ్ చేయలేని వీడియోలను కూడ వారు మాకు అందించిరి. అహ్మదీయులు ఉగ్రవాదుల విషయంలో చాలా ఆవేదనతో ఉన్నారనే విషయంను, ఇలా దాడులు చేసేవారికి అహ్మదీయులు ఏ మాత్రం సహాయం చేయరనే విషయం కూడ నేను జల్సాలో పాల్గొన్నందున తెలుసుకున్నాను.

కిరోషియా మరియు మెసడోనియా బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి భేటి 1 గంట 10 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత సభ్యులందరు ఒక్కొక్కరుగా ఫోటోలు తీయించుకున్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యలయమునకు వెళ్ళిరి. అక్కడ కార్యక్రమము ప్రకారం సైపరిస్ బృంధ సభ్యులతో భేటి అయ్యారు.

**సైపరిస్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

సైపరిస్ నుండి అక్కడి జమాఅత్ అధ్యక్షులు రమి షేర్ జెబ్రిన్ అల్ జబారి గారు తన భార్య మరిము మనుమరాలితో జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా సైపరిస్ అధ్యక్షుల వారి శ్రీమతిని, వారి మనుమరాలిని ( వీరు ఇరువురు మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నారు.) మీకు జల్సా సాలాన ఎలాంటి స్ఫూర్తినిచ్చింది అని అడిగి తెలుసుకొనగా, " జల్సాలో పాల్గొనడం వలన మాకు ఎంతో ఆనందం కల్గించింది. మా జీవితంలో ఇదోక అద్భుత అనుభూతి. మేము మొదటి సారిగా ఇంత పెద్ద సంఖ్యలో జమాఅత్ సభ్యులు ఏకం కావటంను చూశాము. పరసర వాతవరణం కూడ ఎంతో చక్కగా ఉన్నది. నలువైపుల ప్రశాంతత నెలకొన్నది. ప్రతి ఒక్కరు సేవలో నిమగ్నమై ఉన్నారు. మాకు ఎన్నో సౌకర్యాలను కల్పించారు" అని వారు సమాధానం ఇచ్చిరి.

సైపరిస్ సదర్ గారు గతంలో ఒక సారి యూ.కేకు వచ్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకొను భాగ్యమును పొందిరి. అంతేగాకా వారు జమాఅత్ అతిథులుగా ఆతిథ్యంను కూడ పొందిరి. కాని వారు జల్సా సాలాన పాల్గొనడం ఇదే మొదటి సారి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " జల్సాలో నేను మొదటి సారిగా పాల్గొన్నాను. ఇక్కడ చాలా విషయాలను నేను నేర్చుకున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాలు మమ్ము ఎంతగానో ప్రభావితం చేశాయి. నేను తిరిగి వెళ్ళి మా చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు జల్సా విశిష్టతలను గూర్చి తెలియజేస్తాను".

సైపరిస్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి భేటి 1 గంట, 20 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత సభ్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

**ఇండోనేషియా బృంధంతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ తరువాత ఇండోనేషియా నుండి వచ్చిన ఇద్దరు ప్రొఫేసర్లు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తోభేటి అయ్యే భాగ్యమును పొందారు.

ప్రొఫేసర్లలో ఒకరు డాక్టర్ అబ్దుర్రహీం యూనుస్ గారు గలరు, వీరు అల్లాహుద్దీన్ ఇస్లామిక్ స్టేట్ యూనివర్సిటి మాక్సార్‌లో ఇస్లామిక్ హిస్టరీలో ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. మరొకరు డాక్టర్ అబ్దుల్ లతీఫ్ జూరి గారు, వీరు అంటాసరి ఇస్లామిక్ స్టేట్ యూనివర్సిటి బంజర్‌మాసెన్ లో ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. ఈ ఇద్దరు అతిథులు తమను పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత వారి ప్రాంతములో గల జమాఅత్ సభ్యులతో వారికి సత్సంబంధాలు ఉన్నాయని కూడ తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారి ఇరువురితో జల్సా సాలాన మీకు ఎలాంటి స్ఫూర్తిని ఇచ్చిందని అడిగి తెలుసుకోగా, వారు " జల్సా ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఇక్కడ అందరి స్వచ్ఛంధముగా సేవలు అందిస్తున్నారు, పైగా వారందరు విద్యావేత్తలు, ఈ విషయం మమ్ము ఎంతో ఆశ్చర్యమునకు గురి చేసింది. మరే ప్రాంతాలలో మేము ఇలాంటి సేవాదృక్పథంను చూడలేదు. మీరో ఎంతో శాంతిప్రియులు, ఇంత పెద్ద మొత్తములో ప్రజలు ఏకమైనను ఎలాంటి తగాదలు, త్రోపులాటలు జరుగుటను మేము చూడలేదు. " అని సమాధానం ఇచ్చిరి. (10 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz